since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 06-10-2025

ఉన్నత న్యాయస్థానాలలో స్థానిక రిజర్వేషన్ల పంచాయతీల కేసులు!

కోర్టుల తీర్పులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వస్తే
స్థానిక ఎన్నికల్లో ఆదిపత్యం
ప్రతికూలంగా తీర్పులు వస్తే విమర్శల పాలు
గ్రామాలలో ఆశావాహుల మధ్య ఉత్కంఠ?

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడనున్న స్థానిక సంస్థల ఎన్నికలు క్షణం క్షణం ఉత్కంఠభరితంగా మలుపులు తిరుగుతున్నాయి. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటించింది. జిల్లా యంత్రాంగాలు వేగవంతంగా ఎన్నికల ప్రక్రియను పకడ్వందిగా చేపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా జెడ్పిటిసి, ఎంపీటీసీల రిజర్వేషన్లు కూడా ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమాలిని కూడా అమలు చేస్తుంది. మొదటి విడత, రెండవ విడుతగా నిర్వహించబోవు జడ్పిటిసిల ఎన్నికల తేదీలను కూడా రాష్ట్రంలోని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ప్రెసిడెంట్ అధికారులకు శిక్షణ తరగతులను కూడా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లు వివాదాస్పదం అవుతున్నాయి. రిజర్వేషన్లపై రాష్ట్రపతి ఆమోదం లేకుండా జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల నిర్వహిస్తే, హైకోర్టు, సుప్రీంకోర్టులు ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్9పై ప్రతికూలంగా తీర్పులిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందని ఆశావాహుల్లో ఉత్కంఠ పరిస్థితితులను ఎదుర్కో బోతున్నారూ. ప్రజలు జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపైనే చర్చలు చోటు చేసుకోవటం గమనార్హం. ఆర్టికల్ 243డి, ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లు (ఎస్సీ, ఎస్టి, బీసీ, మహిళలు, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చు. అయితే రాష్ట్ర ప్రభుత్వం విధాన పరిధిలో ఉన్న రాజ్యాంగ సీలింగ్ 50 శాతాన్ని దాటితే కేంద్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఆర్టికల్ 243 కె, ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్నప్పటికీ ఉన్నత న్యాయస్థానాల్లో రిజర్వేషన్లపై విచారణ జరుగుతున్న తరునాన ఎన్నికల నిర్వహణ పై వేగవంతంగా చర్యలు చేపడితే న్యాయపక్రియను ప్రభావితం చేసే విధంగా సుప్రీంకోర్టు, హైకోర్టు భావిస్తుందని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. 2021లో స్టేట్ ఆఫ్ గోవా వర్సెస్ ఫయాజ్ అలీ షేక్ కేసులో సుప్రీంకోర్టు స్పష్టంగా తీర్పునిచ్చింది. అంతేగాక రాష్ట్రపతి ఆమోదం లేకుండా రిజర్వేషన్ల ప్రకటించకూడదని. అయినప్పటికీ రిజర్వేషన్లతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నప్పుడు (సబ్ జ్యుడీషియల్) ఎందుకంటే ఆర్టికల్ 141 ప్రకారం సుప్రీంకోర్టు తీర్పు దేశానికి అన్ని ప్రభుత్వాలకు బైండింగ్ చేస్తుంది. సుప్రీంకోర్టు స్థానిక సంస్థల రిజర్వేషన్లు, డీలిమిటేషన్ లేదా నోటిఫికేషన్లు చెల్లుబాటుపై విచారణ జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ వేగంగా జరగటం జ్యుడిషియల్ ప్రాపర్టీ ఉల్లంఘనగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత న్యాయస్థానాల తీర్పులు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యాన్ని ప్రదర్శించ పోనున్నది. ఒకవేళ ప్రతికూలంగా వస్తే న్యాయవ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్న అపవాదాన్ని మూట కట్టుకోవచ్చునని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీ విమర్శలపాలయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 నెగ్గుతుందా లేక రాజ్యాంగం నెక్కుతుందా వేచి చూడాల్సిందే. అంతేగాక జిల్లా ఎన్నికల అధికారులు జడ్పిటిసి ఎంపిటిసి రిజర్వేషన్ ప్రకటించడంతో గ్రామాల్లో బరిలో ఉండే అభ్యర్థులతో సందడి వాతావరణం ఏర్పడింది. మరో వైపు రిజర్వేషన్ల పుణ్యమా అంటూ ఎందరో అభ్యర్థులు తమ ఆశలను రిజర్వేషన్ల ప్రకటన తో అడి యాశలను చేసింది. గ్రామాలలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.

మోస్రా మండల బారాస కార్యకర్తల సన్నాక సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్ వాడ నియోజకవర్గం మోస్రా మండల కేంద్రంలో ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్య కర్తల సమావేశానికి విచ్చేసిన ఉమ్మడి రాష్ట్ర మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు ,సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ , కామారెడ్డి రైతు సమన్వయ మాజీ అధ్యక్షులు అంజిరెడ్డి , మాజీ జడ్పీటీసీ నార్ల రత్నకుమార్..ఈ కార్యక్రకమాన్ని ఉద్దేశించి ఎలమంచిలి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎలక్షన్స్ జడ్పీటీసీ, ఎంపీటీసీ,ఎంపీపీ, సర్పంచ్ ఎలక్షన్స్ లో భారీ మెజారిటీ తో గెలిపించు కోవాలి అని, దానికి కావలిసినఆర్థిక పరమైన సహకారం కానీ, ఇంకా ఎలాంటి సహాయం అయినామేము అందరం అందిస్తామని హామీ ఇస్తున్నాము. అధికార పార్టీ వాళ్ళు ఏమైనా భయాందోళన లకు గురి చేసిన ఎలాంటి బెదిరింపులు చేసిన భయపడకుడదని కార్యకర్తలకు మనో ధైర్యం కల్పిస్తూ రాబోయే రోజుల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి కి తగిన బుద్ధి చెపుతామని మోస్రా కార్యకర్తలు గట్టిగ చెప్పడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మొచి గణేష్ ,, పిట్ల హరీష్, ఏజాజ్ , అబ్బయ్య ,మక్ బుల్ , రవీందర్ గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి , మద్దేల రాములు ,తిమ్మాపూర్ రమేష్ , జాకోరా లక్ష్మన్, వర్ని సొసైటీ డైరెక్టర్ గంగప్ప, సకలీన్, తదితరులు, పాల్గొన్నారు.

బీర్కూర్లో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవంలో భాగంగా ఆదివారం నాడు బీర్కూర్ శాఖ ఆధ్వర్య ంలో శతాబ్ది ఉత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టాక్లేవార్ గంగా ధర్రావు వక్తగా, కామారెడ్డి జిల్లా సహకార్యవాహ శ్రీ రెడ్డి సాయిలు రావడం జరిగింది. వారు మాట్లాడుతూ 1925 లో డాక్టర్ బలిరామ్ కేశవ ఎగ్దేవార్ ఆర్ఎస్ఎస్ ని స్థాపించారు 2025 వరకి 100 సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ ప్రస్థానం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పంచ పరివర్తన అనే అంశంపై మాట్లాడడం జరిగింది. కుటుంబ బోధ, సామాజిక సమరత ,పర్యావరణం, స్వదేశీ,పౌర కర్తవ్యం అనే అంశాల గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు పాల్గొనడం జరిగింది.

పదవ తరగతి 45 సంవత్సరాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

45 సంవత్సరాల తర్వాత కలిసి జిజేసీ బాన్సువాడ లో 1979- 80లో 10 వ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రెడ్డి సంఘము తాడుకోల్ నందు ఆదివారం నాడు నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 45 సంవత్సరాల క్రితం బోధించిన గురువులు యు.మధుసూదన్, వెంకటసుబ్బయ్య లకు సన్మానం చేయడంజరిగినది. ఈసందర్భంగా పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకుని, వారి అభిప్రాయాలు ప్రతి ఒక్కరు వ్యక్తం చేశారు. అనంతరం విందు ఏర్పాటు చేసి భోజనాలు చేశారు ఆటపాటలతో ఆడుతూ పాడుతూ సరదాగా రోజును గడిపారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి పూర్వ విద్యార్థులు వారి కుటుంబసభ్యులు,ఉపాధ్యాయులు తదితరులు న్నారు.

నూతన వస్త్రధారణ శుభకార్యంలో అంబేద్కర్ సంఘం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ గ్రామీణ మండలం, బోర్లం గ్రామంలో మాల సంఘం సభ్యుడు బేగరి శివశంకర్ కూతురు నూతన వస్త్రధారణ శుభకార్యం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు: మన్నె చిన్న సాయిలు, వాగ్మారే మారుతీ (ఆర్టీసీ), పోతురాజు సాయిలు, బాబురావు, సందుల మారుతీ, యాదవ్ తదితరులు ఘనంగా పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

భిక్కనూర్ బీజేపీ మండల సన్నాహక సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

భిక్కనూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో మండల నాయకులు, జిల్లా నాయకులు, గ్రామ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం భిక్కనూర్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో జరిగింది. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల ం పూర్తిస్థాయిలో పోటీ చేసి అధిక సంఖ్యలో గెలుపొందేలా, గ్రామస్థాయిలో పార్టీ పథకాలను ప్రజలకు విస్తరించేందుకు సమావేశంలో చర్చ జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే శ్రీ కాటేపల్లి వెంకటరమణ రెడ్డి సూచనల ప్రకారం, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తాము చేపట్టాల్సిన పని విధులను పునరాలోచన చేశారు. ఈ కార్యక్రమంలో భిక్కనూర్ మండలం ఇంచార్జ్ ఏనుగు శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తేల్లి తిరుమలేష్, పొన్నాల రంజిత్ రెడ్డి ఇతర మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పరుగు పందెంలో సత్తా చాటిన భిక్కనూర్ క్రీడాకారులు..

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

హైదరాబాద్ లో రోటరీ క్లబ్ వారు నిర్వహించిన పింక్ విక్టరీ రన్ 10 కి.మీ పరుగు పందెంలో భిక్కనూర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పరుగు పందెంలో నిరీక్షణ మొదటి బహుమతి, నందిని, భరత్ రాజ్ ద్వితీయ బహుమతి సాధించారు. జిల్లా వ్యాప్తంగానే కాకుం డా రాజధాని స్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధిస్తున్న కోచ్ భరత్‌రాజ్ ,ని ప్రజలు అభినందనలు తెలిపారు. మా లాంటి క్రీడాకారులకి ప్రోత్సాహం అందిస్తే ఇంకా ఎంతో మంది క్రీడాకా రులు ముందుకు వస్తారని రాజధాని లో ఇలాంటి విజయాలు సాధించడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.

కాక 96వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ సాగర్ పార్క్ ట్యాంక్ బండ్ వద్ద గడ్డం వెంకట స్వామి (కాక) 96వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నా తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి , పొన్నం ప్రభాకర్ , వాకిటి శ్రీహరి ముదిరాజ్ వీరితోపాటు మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీఇంచార్జ్, ఏనుగు రవీందర్ రెడ్డి, ఈతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

బుర్ఖా తొలగించాల్సిందే

ఓటింగ్‌కు వచ్చే మహిళల్ని తనిఖీ చేయాలి : బీజేపీ డిమాండ్

ఇది రాజకీయ కుట్ర : ఆర్జేడీ.. ఛత్ పండుగ తర్వాతే బీహార్ ఎన్నికలు నిర్వహించాలి : ఈసీని కోరిన రాజకీయ పార్టీలు

పాట్నా : బుర్ఖా లు ధరించి వచ్చే మహిళలను, వారి ఓటరుకార్డులను సరిగ్గా తనిఖీ చేయాలని బీజేపీ నేతలు ఈసీ బృందాన్ని కోరారు. అంతేకాదు ఓటింగ్ పూర్తైన తరువాత పోలింగ్ ఏజెంట్లు ఫారమ్ 17సీ సేకరించేలా చూడాలని, దీని వల్ల ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగిందో లేదో తెలుస్తుందని, ఈవీఎంలపై ఉన్న సందేహాలు కూడా తొలగిపోతాయని చెప్పారు. అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించాలని, బహుళ దశల్లో జరిపితే ఓటర్లకు అసౌకర్యం, అభ్యర్థులకు ఖర్చులు పెరుగుతాయని బీజేపీ నేతలు ఎలక్షన్ కమిషన్‌కు తెలిపారు. బీహార్ శాసనసభ ఎన్నికల సన్నద్ధతను పరిశీలించేందుకు రెండు రోజుల పర్యటన కోసం పాట్నా వచ్చిన కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ సారథ్యంలోని ఈసీ బృందం ఆరు జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీల నేత లతో శనివారం భేటీ అయింది. బీజేపీ మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఆర్జేడీ ఖండించింది. బుర్ఖా ధరించిన మహిళలను అవమానించటం తగదని, ఇది రాజకీయ కుట్రే అని అభివర్ణించింది.

ఎస్ఐఆర్‌పై అభ్యంతరాలు ఉన్నారు : ఆర్జేడీ

ఛత్, దీపావళి తరువాత ఎన్నికలు నిర్వహించా లని ఆర్జేడీ కోరింది. లేకుంటే ప్రజలు అసౌకర్యానికి గురువుతారని ఈసీకి తెలిపింది. ఆర్జేడీ ఎంపీ అభరు కుశ్వాహా మాట్లాడుతూ, బీహార్‌లో ఎస్ఐఆర్ చేపట్టి ఓటర్ జాబితా నుంచి ఏకంగా 3,66,000 ఓటర్లను తొలగించారని, దీనిపై తమకు అభ్యంతరా లు ఉన్నాయని అన్నారు. తొలగించిన ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచాలని ఈసీని ఆయన కోరారు.

బీహార్ శాసనసభ ఎన్నికలు ఛత్ పండుగ తర్వాత నిర్వహించాలని అక్కడి రాజకీయ పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీ) విజ్ఞప్తి చేశాయి. ఈసీని కలిసిన రాజకీయ పార్టీల నేతలు ఈసారి తక్కువ విడతల్లో పోలింగ్ నిర్వహించాలని కోరారు. వీలైతే ఒకటి లేదా రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అయితే మహారాష్ట్ర మాదిరిగా బీహార్‌లోనూ ఒకే విడతలో పోలింగ్ జరపాలని జేడీయూ నేతలు విజ్ఞప్తి చేశారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన బీహారీలు దీపావళి, ఛత్ పండుగలకు స్వస్థలాలకు తిరిగి వస్తారని, అప్పుడు పోలింగ్ నిర్వహించటం వల్ల ఓటింగ్ శాతం పెరుగుతుందన్నారు.